# ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు**



**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):**

ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంపత్ రావు అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 19 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణికి సంబంధించిన భూ..

2

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
మంగళవారం 18,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 8

# యాసంగికి జలగండం





## రోజురోజుకూ తగుతున్న భూగర్భ జలాలు

- ఎండుతున్న వరి పంటను చూసి దిగులు చెందుతున్న రైతన్న
- నాలుగు తడులు అందితే పంట చేతికొస్తుందని ఆవేదన

**భీమదేవరపల్లి మార్చ్ 17 ప్రజా జ్యోతి :**

యాసంగికి జల గండం .. రోజురోజుకూ తగ్గుతున్న భూగర్భ జలాలు..ఎండుతున్న వరి పంటను చూసి దిగులు చెందుతున్న రైతన్న నాలుగు తడులు అందితే పంట చేతికొస్తుందని ఆవేదన పంట చేతికొచ్చేది అనుమానమే. ఎండలు రోజురోజుకూ ముదురుతున్నయ్.. అంతే రూవడిగా భూగర్భ జలాలు అడుగంటుతున్నయ్.. నాలుగు తడులైతే పంట చేతికొస్తదని రైతన్న విలవిల్లాడుతున్నాడు. అప్పులు చేసి బోర్లు వేసినా నీటి ధార జాడ లేక గుండెలు బాదుకుంటున్నడు. వరి పొలాలు ఎండుతున్నాయి. నెల కిందటే బోర్లల్లో నీళ్లు తగ్గాయి. సగం పంటనైనా దక్కించుకుందామని బోర్లు వేయించినా నీళ్లు రాక.. రైతన్నకు కంటనీరే మిగులుతున్నది.

వివరాలు 2లో..

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

2



# ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా 'ఆపద' మిత్రులకు శిక్షణ అందించాలి

**– అదనపు కలెక్టర్ సంధ్యారాణి**

2



# ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

సమస్యలు,ఇందిరమ్మ ఇండ్లు,ఉద్యోగ ఉపాధి, ఆసరా పెన్షన్లు,ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.భూమి సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన 'పగడాల'



**దామెర, మార్చి 17 (ప్రజాజ్యోతి) :** బీజేపీ నాయకులు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. బిజెపి రాష్ట్ర నాయకులు, పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు సోమవారం దామెర మండలం కోగిల్వాయి బిజెపి నాయకులు, మాజీ బూత్ అధ్యక్షులు జంగిలీ రాజేందర్ శిరీష వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, కానుక అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు, సంగెం మండల అధ్యక్షులు దామెరుప్పుల చంద్ర మౌళి, బూత్ అధ్యక్షులు చుక్క మహేందర్ హరికృష్ణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్షను విరమింప చేసిన మాజీ సమితి అధ్యక్షులు గోమస ప్రేమనందం

**భూపాలపల్లి బ్యూరో మార్చి 17 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గత ఏడు రోజులుగా వర్గీకరణ బిల్లును ఆమోదింప చేయాలని ఆమోదింప చేసిన తర్వాతనే నియామకాలని విడుదల చేయాలని చేస్తున్న నిరసన కార్యక్రమాలు ఏడు రోజులు గడచిన తరుణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ కు మాజీ సమితి అధ్యక్షుడు ప్రేమానందం నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఆయనతో పాటు మైనార్టీ ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అమీన్ ఎమ్మార్పీఎస్ శ్రేణులకు నిమ్మరసం ఇచ్చి దీక్షని విరమింపజేశారు. గత ఏడు రోజుల నుండి చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గోమాస ప్రేమానందం మాట్లాడుతూ మాదిగలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటాలు చేస్తూనే ఉన్నారని ఈరోజు వారి పోరాటం సమాజానికి స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈరోజు వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేస్తున్నామని తెలిపారు.
 అదేవిధంగా ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మాదిగలకు ఎమ్మార్పీఎస్ శ్రేణులకు మా సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని వారి పక్షాన ఏ పిలుపునిచ్చిన మేము వారి పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఈరోజు ప్రభుత్వం మాదిగలకు వర్గీకరణ పేరుతో మోసం చేస్తుందని వర్గీకరణ అయ్యేదాకా నియామకాలు ఆపకుండా ఒక్కొక్కటిగా ఉద్యోగుల ఫలితాలు విడుదల చేస్తూ మాదిగలను మోసం చేసిందని మా పోరాటం దీక్షలతో కాకుండా మరో రూపకమైన మందకృష్ణ మాదిగ పిలుపునిస్తే తూచా తప్పకుండా బలమైన పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని మందకృష్ణ మాది ఆదేశాల మేరకు మేము పని చేస్తామని ఇప్పటికైనా మాదిగలకు మంత్రి స్థానంలో రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, టౌన్ అధ్యక్షులు చింతకుంట్ల సదానందం, సీనియర్ నాయకులు వేమునూరి జక్కయ్య, బెల్లంపల్లి మల్లేష్, చకినారపు చందు, లింగాల కోటయ్య, బెల్లంపల్లి జాషువా, చింతకుంట్ల రాము తదితరులు పాల్గొన్నారు.



# యాసంగికి జల గండం.. రోజురోజుకూ తగ్గుతున్న భూగర్భ జలాలు..

**భీమదేవరపల్లి మార్చ్ 17 ప్రజా జ్యోతి.....**

యాసంగికి జల గండం .. రోజురోజుకూ తగ్గుతున్న భూగర్భ జలాలు..ఎండుతున్న వరి పంటను చూసి దిగులు చెందుతున్న రైతన్నదనాలుగు తడులు అందితే పంట చేతికొస్తుందని ఆవేదన పంట చేతికొచ్చేది అనుమానమే. ఎండలు రోజురోజుకూ ముదురుతున్నయ్.. అంతే రూపడిగా భూగర్భ జలాలు అడుగంటుతున్నయ్.. నాలుగు తడులైతే పంట చేతికొస్తదని రైతన్న విలవిల్లాడుతున్నాడు. అప్పులు చేసి బోర్లు వేసినా నీటి ధార జాడ లేక గుండెలు బాదుకుంటున్నడు. వరి పొలాలు ఎండుతున్నాయి. నెల కిందటే బోర్లల్లో నీళ్ల తగ్గాయి. సగం పంటనైనా దక్కించుకుందామని బోర్లు వేయించినా నీళ్ల రాక.. రైతన్నకు కంటనీరే మిగులుతున్నది.

**తడి కోసం తండ్లాట.....**

యాసంగి సీజన్ లో వందల ఎకరాల్లో వరి వేశారు. ఇందులో అనేక ఎకరాల్లో బోర్ల కిందనే సాగవుతోంది. బోర్లు ఎక్కువ. ఫిబ్రవరిలో సగటు నీటి మట్టం, మార్చిలో సగటు నీటి ఉంది. నెల రోజుల వ్యవధిలోనే నీటి మట్టాలు తగ్గాయి. రెండు మూడు బోర్లు వేయించినా ఫలితం లేదు. రైతులు సాధారణంగా 250 నుంచి 500 ఫీట్ల లోతు వరకు కొన్నిచోట్ల 600 ఫీట్ల వరకు బోర్లను వేసేవారు. 500 ఫీట్ల లోతు వం-కు ఉన్న బోర్లలో కూడా కొన్ని ఏరియాల్లో నీటిమట్టాలు తగ్గుతుండటంతో ఇంకా అధిక లోతులో కొత్తగా బోర్లను వేస్తూ పంటలను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కొందరు రైతులు 2, 3 బోర్లు వేయించినా కూడా ఫలితం లేదు..పొట్ట దశలోని వరిని కాపాడుకునేందుకే మండలంలోని ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన బొక్కల గోపాల్ రెడ్డి అనే రైతు తాను సాగు చేసిన వరి పంట కోత దశకు చేరుకున్న తరుణంలో పంటకి అవసరమైన నీరు లేకపోవడంతో చూస్తూ ఊరుకోలేక, వాటర్ ట్యాంకర్ సహాయంతో వరి పంటకు నీరందిస్తూ పంటను కాపాడెందుకు ప్రయత్నం చేస్తున్నాడు. ఇటీవల ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోవడంతో మండల వ్యాప్తంగా భూగర్భ జలాలు తగ్గిపోవడంతో బావుల్లో నీరు అడుగంటి పోయింది. తీరా చేతికొచ్చిన పంట చేతికి వస్తుందో లేదోనని రైతులు ఆవేదన చెందుతున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**వరంగల్ బ్యూరో, మార్చి 17 (ప్రజాజ్యోతి):** ప్రజావాణి లో స్వీకరించిన దరకాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి లతో కలసి జిల్లావ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై మొత్తం 94 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేటి ప్రజా వాణిలో రెవెన్యూ శాఖ కు సంబంధించి 20, పోలీసు శాఖ 11, వైద్య ఆరోగ్య శాఖ 7, పౌర సరఫరాల శాఖ 7, కలెక్టరేట్ 6, జిడబ్ల్యూఎంసి -6, విద్య శాఖ - 4 ధరఖాస్తులు, వివిధ శాఖలకు సంబంధించిన పలు సమస్యల పై దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించలేని దరఖాస్తులను ఆయా దరఖాస్తుదారునికి స్పష్టంగా తెలియపరచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సీఎం ప్రజావాణిలో స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మండల ప్రత్యేక అధికారులతో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేపడుతున్న చర్యలు, విద్యుత్ సరఫరా, రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందుల ఏర్పాటు తదితర అంశాలపై మండలాల వారీగా కులంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డిఓ కౌసల్య దేవి, ఆర్డీఓ లు , జిల్లా అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా 'ఆపద' మిత్రులకు శిక్షణ అందించాలి

**వరంగల్ బ్యూరో, మార్చి 17 (ప్రజాజ్యోతి):** ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా 'ఆపద' మిత్రులకు శిక్షణ అందించాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి సూచించారు. అన్ని రకాల ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించే విధంగా ఆపద మిత్రులకు పరిపూర్ణమైన శిక్షణ అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. సోమవారం హసన్పర్తి లోని టిటిడిసి శిక్షణ కేంద్రంలో వరంగల్ జిల్లాకు సంబంధించిన ఆపదమిత్ర పథకం ద్వారా ఎంపికైన 120 మంది వాలంటీర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ విపత్తులకు సంబంధించి అవగాహన మరియు విపత్తులు సంభవించినప్పుడు ఆపదలో ఉన్న వారిని ఏ విధంగా రక్షించాలో శిక్షణ కార్యక్రమంలో ద్వారా నేర్చుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలతోపాటు, మానవ తప్పిదాల కారణంగా జరిగే ప్రమాదాలను ఎదుర్కొనే విధానంపైనా శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా అగ్నిమాపక నియంత్రణ అధికారి సతీష్, జిల్లా ప్రణాళిక అధికారి గోవింద రాజన్, కలెక్టరేట్ అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు నిర్వహించిన ముస్లిం మత పెద్దలు

**దేవరుప్పుల మార్చ్ 17, (ప్రజాజ్యోతి):**

రంజాన్ పర్వదినం పురస్కరించుకొని దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామంలో మహమ్మద్ గోరె సాబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మత గురువు ఇనాయతు రసూల్ మాట్లాడుతూ.. ముస్లిం ఆచార సాంప్రదాయం ఆచరిస్తూ సమాజం కోసం పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్, పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ గులాం రసూల్, మజీద్ అధ్యక్షుడు జాకీర్, పెద్దలు రబ్బాని షబ్బీర్ అబ్బాస్ ఖలీల్ ఖాజా, పాషా, నాజర్, షఫీ, మౌలానా, మహమ్మద్ అబ్బాస్, గౌస్, తదితరులున్నారు.



## తాటి చెట్టు నుండి జారిపడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**కొడకండ్ల / జనగామ, మార్చి 17 (ప్రజాజ్యోతి) :** మండలంలోని ఏడునూతుల గ్రామానికి చెందిన ఎలికట్టె వెంకన్న రోజువారి వృత్తిలో భాగంగా సోమవారం తాటి చెట్టు ఎక్కేక్రమంలో జారి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు హనుమకొండలోని ఆసుపత్రికి తరలించగా వెన్నుపూసకు తీవ్ర గాయమై ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మికులు, గౌడ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని కోరారు.



# క్షయ రహిత సమాజమే లక్ష్యం

-హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ




**వాజేడు,మార్చి, 17(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా డిఎం హెచ్ఓ డాక్టర్ గోపాలరావు, క్షయ వ్యాధి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్ ల ఆదేశాల మేరకు వాజేడు మండలం లోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గురించి సోమవారం అవగాహన కల్పించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల ను నిర్వహించారు. అనంతరం హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ మాటా ్లడుతూ భారతదేశం అభివృద్ధి చెందా లంటే ప్రతి పౌరుడు ఆరోగ్యంగా జీవించాలని, క్షయ మహమ్మారి వ్యాధి నుండి బయటపడి క్షయ రహిత సమాజాన్ని నిర్మించుకోవాలని, ఒక్క క్షయ వ్యాధిగ్రస్తుని వలన 13 మందికి వ్యాధి సోకే అవకాశం ఉన్నందున ఇతరులకు ఆవ్యాధి లక్షణాలు ఉన్నాయా లేదా అనే నిర్ధారణ చేసుకొనుటకు, మూడు వారాలకు పైగా దగ్గు, ఛాతీలో నొప్పి, దగ్గిన ప్పుడు రక్తం పడడం, సాయంత్రం పూట జ్వరం రావడం, రాత్రిపూట చెమట పట్టడం, ఆకలి మందగి ంచడం, బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు ఎవరికైన ఉన్నాయంటే వెంటనే వ్యాధి నిర్ధారణ కొరకు తెమడ పరీక్షను చేయించుకోవాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ సంగీత, ఎస్టిఎల్ఎస్ రవి, టీబీ నోడల్ పర్సన్ శ్రీను, ఏఎన్ఎం, శకుంతల, ఫార్మసిస్ట్ సతీష్, పేషెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయండి

-సైకాలజిస్ట్ పోగు అశోక్



**కొడకండ్ల/జనగామ, మార్చి 17 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సైకాలజిస్ట్ పోగు అశోక్ అన్నారు. ఈనెల 21 నుండి రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలను రాయబోతున్న సందర్భంలో విద్యార్థులలో తెలియని భయం, ఒత్తిడి ఉండే అవకాశం ఉంటుందని, విద్యార్థులు పరీక్షలు అంటే ఎలాంటి భయం లేకుండా, ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పోగు అశోక్ విద్యార్థులకు సూచిస్తున్నారు. నేను బాగా చదవగలను, నేను పరీక్షలను బాగా రాయగలను, నాకు మంచి ఫలితాలు వస్తాయి, అనే ఆశావాహ దృక్పథంతో, మీ మీద మీకు నమ్మకం కలిగి ఉండాలని, మీ మీద మీకు విశ్వాసం ఉండాలని, మహోన్నత విశ్వాసాల నుండి మహత్తర విజయాలు సాధించబడతాయి అని, ఆత్మవిశ్వాసం మీ ఆయుధమైతే విజయం మీ బానిస అవుతుందని, ప్రతి సబ్జెక్టును ప్రణాళిక ప్రకారం ఇష్టపడి చదవాలి, ఆసక్తితో చదవడం వల్ల అద్భుత ఫలితాలు వస్తాయి. ఆసక్తి ఉంటే ఏ శక్తి మిమ్మల్ని ఆపలేదు అని చెబుతున్నారు. విద్యార్థులు ఈ సమయంలో మనసులో ఎలాంటి నెగటివ్ ఆలోచనలు దరిచేరనీయకుండా, తాము గతంలో సాధించిన విజయాలు, సందర్భాలను గుర్తుకు చేసుకుంటూ ఉండాలి. దీనివలన విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరిగి ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయగలుగుతారు. పట్టుకుంటే పాదరసంలా జారిపోయే సమయం అత్యంత విలువైనదిగా గ్రహించి బంగారంలో ఉన్న ప్రతి చిన్న కణానికి ఎంతటి విలువ ఉందో ఇప్పుడు మీ ముందున్న ప్రతిక్షణం అంతే విలువైనదిగా భావించి, సమయపాలన పాటించి పరీక్షలకు సిద్ధం కావాలి. ఈ సమయంలో విద్యార్థులు మీ యొక్క సమయాన్ని వృధా చేసే సెల్ ఫోన్లు టీవీలు చాటింగ్ లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి. సాగిపోయే కాలం మీ కోసం ఆగిపోదు, కరిగిపోయే ప్రతిక్షణం మీకోసం పెరిగిపోదు, అందుకే కాలం వెంట పరిగెత్తు విజయాలను సాధించు అని మహాత్ముడు అన్న మాటలను స్ఫూర్తిగా తీసుకుంటూ ప్రతి విద్యార్థి పరీక్షలు అద్భుతంగా రాయాలని సూచి స్తున్నారు. ఈ సమయంలో విద్యార్థులు ఆహారం విషయం లో జాగ్రత్త వహించాల్సి ఉంటుంది సాత్విక ఆహారం-శాఖాహారం తొందరగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవడం మంచిది. ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ లకు దూరంగా ఉండాలి. మధ్య మధ్యలో తగినంత నీటిని తీసుకోవడం ఉత్తమం. ఈ సమయంలో విద్యార్థులు ఎవరైనా ఒత్తిడికి లోనైతే, పరీక్షలంటే భయం కలిగినట్లయితే వాటిని తొలగించడానికి తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ విద్యార్థులకు తోడ్పాటును అందిస్తుందని, విద్యార్థులు 9391117100, 9440890073 ఫోన్ నెంబర్లను సంప్రదించి తమ ఒత్తిడిని, భయాన్ని తొలగించుకోవచ్చు అని సైకాలజిస్ట్ పోగు అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. 3

# మృతునికి నివాళులర్పించిన వర్ధన్నపేట పి ఎ సి ఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా



**వర్ధన్నపేట మార్చి 17 (ప్రజా జ్యోతి):** రఘునాథపల్లి మండలం కంచనపల్లి పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ చీమలపాటి రవీందర్ (54) అప్పుల బాధతో రెండురోజులక్రితం పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకోగా చికిత్స పొందుతూ యశోద హాస్పటల్లో మృతి చెందగా స్వగ్రామం రఘునాథపల్లి స్వగృహంలో మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జనగామ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మారజోడు రాంబాబు, వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా,అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ. పాల్గొన్నారు.

# మంచినీళ్లు,విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఐటీడీఏ వరకు పాదయాత్ర

-పాదయాత్రను ప్రారంభించిన తుమ్మల వెంకటరెడ్డి



**వాజేడు, మార్చి 17, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రం శివారులోగల గుడిసె వాసులు ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయం వరకు సోమవారం నిర్వహించిన పాదయాత్రను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసులకు త్రాగటానికి మంచినీళ్లు, విద్యుత్ సౌకర్యాలను ఏర్పాటు చేయటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, పేదల పట్ల చిన్నచూపు చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ దావుద్, పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, పార్టీ నాయకులు గుగ్గిళ్ల దేవయ్య, బచ్చల కృష్ణబాబు, జెజ్జరి దామోదర్, పూనెం కృష్ణబాబు, బత్తుల సంతోష్, కుర్సం ప్రవీణ్, నాగమణి, శాంతకుమారి, శారద, గుడిసె వాసులు, పాల్గొన్నారు.

# ఇన్స్టిట్యూట్ గ్లోబల్ డెవలప్మెంట్ కార్యక్రమం



**నర్సంపేట/మార్చి17/ప్రజాజ్యోతి** నర్సంపేట నగర పంచాయతీ ఆవరణలో స్మార్ట్ ఇండియా కార్య క్రమం లో బాగంగా ఇన్స్టిట్యూట్ గ్లోబల్ డెవలప్మెంట్ పోషణ మేళ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డాక్టర్ శ్రవణ్, మెడ కల్ సూపర్వైజర్ సరోజ, హెచ్ ఇ,వసంత, సిహెచ్ఓ, లీల, హెచ్ వి సరోజన,విజయ లక్ష్మి,వహీదా ఏడిఎంసి, ఐసిడిఎస్ సూపర్వై జర్ రామ,మాధవి అంగన్వాడి రాష్ట్ర అధ్యక్షు డు నల్లా. భారతి పాలుగోని సమతుల ఆహారం యొక్క ప్రాదాన్యత గురించి మాట్లా డం జరిగింది. ఐరన్ లోపం,అయోడిన్ లోపం, పరిశుభ్రత, ఆరో గ్యకరమైన ఆహారపు అలవాట్లు,పోషకారపు తీసు కోవడం వల్ల అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కో-ఆర్డినేటర్ నల ్లబెల్లి . రాజు తెలియజేశారు. ఇందులో ఆశ వర్కర్లు, అంగన్వాడి ట ీచర్లు,శాంతి పట్టణ సమైఖ్య ఈసీమెంబెర్స్, మహిళాగ్రూప్ సభ్యు లు, మరియు జిల్లా కో ఆర్డినేటర్ నల్లబెల్లి రాజు, మండల కో ఆర్డిన ేటర్లు విజయ్, శివాజీ,నరేష్,లింగమూర్తి,ఉష, పాల్గొన్నారు.

# విజయచందర్ రెడ్డి త్వరగా కోలుకోవాలి..!

-కొమ్మాల శ్రీ లక్ష్మినరసింహస్వామికి పూజలు నిర్వహించిన బీజేపీ నాయకులు



**సంగెం,గీసుగొండ,మార్చి17 (ప్రజాజ్యోతి):** బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డికి ఇటీవల గుండె శాస్త్ర చికిత్స జరుగగా గీసుగొండ మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ. . విజయచందర్ రెడ్డి త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా జీవితంలో,వైద్య వృత్తిలో ప్రజలకు సేవలందించాలని స్వామివారిని దర్శించు కున్నమని తెలిపారు. అదేవిధంగా జిల్లా కౌన్సిల్ మెంబర్ నిమ్మగడ్డ జాన్ విక్రమ్ తలనిలాలు స్వామి వారికి సమర్పించా రు. జిల్లా కౌన్సిల్ సభ్యులు నిమ్మగడ్డ జాన్ విక్రమ్,నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్,నాయకులు ఏడాకుల రాజిరెడ్డి, ఆకుల వెంకన్న,మరిపూడి శ్రీనివాస్,మరి పూడి రోశయ్య,ఉట్ల రాసుధ రెడ్డీ,ఆరకట్ల ప్రవీణ్,కోట శివ కుమార్ ,కేలోత్ రమేష్,కాగితాల సాయి పాల్గొన్నారు31

# హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా రమేష్ కుమార్



**మరిపెడ,మార్చి17(ప్రజాజ్యోతి)** మరిపెడ మండలం వీరారం పంచాయతీ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్న భూక్య రమేష్ కుమార్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా ఎంపికయ్యారు. జూన్, 2024 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించారు. రమేష్ కుమార్ స్వగ్రామం మరిపెడ మండలంలోని సోమ్లు తండా గ్రామపంచాయతీ,కాగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసరుగా ఎంపికైన రమేష్ కుమార్ ను తోటి ఉద్యోగులు,మిత్రులు, గ్రామస్తులు అభినందించారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదింపజేసి అమలు చేయాలి

**-ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ**



**రాయపర్తి మార్చి 17 ప్రజా జ్యోతి.**

ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదింపజేసి అమలు చేయాలని ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ డిమాండ్ చేశారు. రాయపర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కంతుల జంపి మాదిగ అధ్యక్షతన సోమవారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ విచ్చేసి మాట్లాడుతూ 5 వ రోజు రిలే నిరాహార దీక్షలు ఎస్సీ వర్గీకరణ ఏ. బి. సి. డి. లు గా వర్గీకరణ ను వాయిదా వేయడానికి కుట్ర చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం. తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి అమల్లోకి తీసుకురావాలి ఎం. ఎస్. పి. రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 6వ తారీఖున క్యాబినెట్లో ఎస్సీ వర్గీకరణకు ఆమోదించిన అనంతరం 12వ తేదీన అసెంబ్లీలో చట్టం ప్రవేశపెడతామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 17వ తేదీన పెడతామని నిన్న మళ్ళీ 18వ తేదీ వాయిదాలు వేసి ప్రయత్నం చేయడం జరిగింది. రోజుకో డేటు మార్చుకుంటూ కాలయాపన చేయడం మంచిది కాదు, సరికాదని అన్నారు ఈ కార్యక్రమంలో కందికట్ల శ్రీనివాస్ మాదిగ, కందిగట్ల హరిబాబు, కందికట్ల కొమురయ్య మాదిగ, జేతురాం నాయక్, గారే నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న బీసీ ఉద్యమానికి వాడ బలిజ సేవా సంఘం మద్దతు



**వెంకటాపురం, మార్చి 17 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో సోమవారం వాడ బలిజ సేవా సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్ హాజరై మాట్లాడుతూ.. ఈ మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన లెక్కలను కులాల వారిగా తెలియపరచి తెలంగాణ రాష్ట్రంలో గోదావరి పరివాహక ప్రాంతం అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లానుండి ఆసిఫాబాద్ జిల్లా వరకు దాదాపు రెండు లక్షల పైచిలుకు జనాభా వాడబలిజ కులస్తులు ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం వారిని గుర్తించి ఆదుకోవాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన వారికి రావాల్సిన వాటాను కేటాయించాలని అన్నారు. అలాగే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేస్తున్న బీసీ ఉద్యమానికి వాడ బలిజ సేవా సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ తెలిపారు. కొద్ది రోజుల్లో వెంకటాపురం మండల కేంద్రంలో వాడ బలిజ సేవా సంఘం అధ్వర్యంలో భారీ సభ ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఆహ్వానిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగూరి రమణయ్య, గార ఆనంద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లె భాస్కర్, ముత్తబోయిన ప్రసాద్, బొల్లె రమేష్, విక్రమ్, రజినికాత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు



**ఎల్కతుర్తి మార్చి 17 (ప్రజా జ్యోతి)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గత ప్రభుత్వాలు పేరుకే సమగ్ర కుటుంబ సర్వే పేరుతో జాప్యం చేస్తోంది అని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేనిఫెస్టోలోకి ఇచ్చినటువంటి హామీలను దశల వారిగా అమలు చేస్తూ కామారెడ్డి డిక్లరేషన్ బిసి కులగణన హామీ ప్రకారంగా కులగణన చేపట్టిన అనంతరం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో ప్రవేశపెట్టినందుకు సింగిల్ విండో మాజీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సోమవారం రోజున విలేకరుల సమావేశంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా కులగణన చేసి బీసీలకు విద్య, స్థానిక సంస్థ, ఉద్యోగాల్లో 42 శాతము రిజర్వేషన్ ను కల్పిస్తూ శాసనసభలో ప్రవేశపెట్టినందుకు గాను అందులో మా హుస్నాబాద్ శాసనసభ్యుడిగా మేము గర్వపడుతున్నామని అన్నారు. ఒక బీసీ బిడ్డగా హుస్నాబాద్ శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహించిన రాష్ట్ర క్యాబినెట్లో ఆమోదం తెలిపే విధంగా కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, మాజీ మండల యూత్ అధ్యక్షులు అంబాల స్వామి, గోడిశాల రాజయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పాక రమేష్, కడారి సురేందర్, కోరే పున్నం, మాటూరి సారయ్య, అంబాల ప్రశాంత్, (కిట్టు) జనగాని లక్ష్మీనారా యణ గౌడ్, శ్రీపతి సదానందం గౌడ్, శ్రీపతి బుచ్చి రాములు గౌడ్ పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి గురికావద్దు

**-బ్రిలియంట్ హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ వక్కంతల అప్పారావు**

**పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ వేడుకలు**



**డోర్నకల్ మార్చి16 (ప్రజాజ్యోతి)**

విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి గురికావద్దని బ్రిలియంట్ హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ వక్కంతుల అప్పారావు తెలిపారు. సోమవారం పట్టణంలోని బ్రిలియంట్ హై స్కూల్ పాఠశాలల్లో ఫేర్వెల్ డే వేడుకలను 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు అందజే శారు. ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ వక్కంతుల అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు భయంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడు ఉన్నత ైమైన స్థానానికి చేరుకోగలుగుతారని తెలిపారు. ఇప్పటివరకు చదివింది ఏమాత్రం వృధా కాదని పరీక్షల సమయంలో ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే విజయం మీదే అవుతుందని అన్నారు. పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిని అధిగమించి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ, విశ్రాంతిని, మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. పరీక్షల్లో మంచి ఉత్తినను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మన దేశానికి సేవలు అందించే బాధ్యతగల భావి భారత పౌరులుగా ఎదగాలని సూచించారు. బ్రిలియంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ అప్సర బేగం మాట్లాడుతూ: ఆత్మవిశ్వాసం మీ ఆయుధమైతే విజయం మీ బానిస అవుతుందని, ప్రతి సబ్జెక్టును ప్రణాళిక ప్రకారం ఇష్టపడి చదవాలని తెలిపారు. సాగిపోయే కాలం మీ కోసం ఆగిపోదు, కరిగిపోయే ప్రతిక్షణం మీకోసం పెరిగిపోదు, అందుకే కాలం వెంట పరిగెత్తు విజయాలను సాధించు అని మహాత్ముడు అన్న మాటలను స్ఫూర్తిగా తీసుకుంటూ ప్రతి విద్యార్థి పరీక్షలు అద్భుతంగా రాయాలని సూచిస్తున్నారు.... తదనంతరం క్లాస్ టీచర్ శ్రీనివాస్ మాట్లాడుతూ: ప్రతి విద్యార్థి కలలు కానీ వాటినీ నిజం చేసుకోవాలని కన్నవారి కలలు సాకారం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులకు బ్రిలియంట్ హై స్కూల్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి 10 జిపిఏ సాధించి జిల్లాకే మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా పదో తరగతి విద్యార్థులు మాట్లాడుతూ .... చిన్ననాటి నుండి బ్రిలియంట్ హైస్కూల్ పాఠశాలలో చదువుకున్నామని పాఠశాల ను వదిలి వెళ్లాలంటే బాధగా ఉందని అయినా కూడా తప్పక అనుకున్న రంగంలో విజయం సాధిస్తామని బ్రిలియంట్ హైస్కూల్ పాఠశాలకు మంచి పేరు తెస్తామని తెలిపారు. పదో తరగతి విద్యార్థులు బ్రిలియంట్ హై స్కూల్ యజమాన్యానికి 60 కుర్చీలు నాలుగడుగుల బుద్ధుడి విగ్రహాన్ని జ్ఞాపకంగా అందజేశారు, తమకు విద్యా బోధన చేసిన గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పలువురు ప్రసంగాలు డాన్సులు ఏకపాత్రాభినయంతో పాఠశాల వాతావరణమును ఒరేత్తించారు తొమ్మిది విద్యార్థులు తమకు పదవ తరగతి విద్యార్థులకు వున్న గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల సరళి పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ ప్రతినిధి, మార్చి 17 (ప్రజాజ్యోతి) :**

ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పరిశీలించారు. ధర్మకంచ లోని ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరును తెలుసుకున్నారు పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది, మూత్రశాలలు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. సరిపడా ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతిం చాలని, ఎలక్ట్రానిక్ గడియారాలు, మొబైల్ ఫోన్ల వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలన కొరకు తెమడ పరీక్షలు



**వాజేడు, మార్చి 17, ప్రజాజ్యోతి**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్ ల ఆదేశాల మేరకు వాజేడు మండలంలోని ప్రగల్లపల్లి గ్రామంలోగల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారి డాక్టర్ జ్ఞానస ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్ధారణ, మధుమేహ పరీక్షలను సోమవారం నిర్వహించారు. అలాగే క్షయ వ్యాధి ఉన్న పాత వ్యక్తులను, అనుమానితులను గుర్తించి వారిని ఆరోగ్య మందిర్ కు తీసుకువచ్చి వ్యాధి నిర్ధారణ పరీక్షల కొరకు తెమడను సేకరించి వెంకటాపురం ల్యాబ్ కు తరలించారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ జ్ఞానస, వైద్య సిబ్బంది వెంకటేశ్వరావు, రజనీకాంత్, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, ఏఎన్ఎం కన్యాకుమారి, రాజేశ్వరి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు. 33

# భక్తుల ఇంటి వద్దకే భద్రాద్రి శ్రీ సీతా రామ కళ్యాణ తలంబ్రాలు



## నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ

**నర్సంపేట/మార్చ్17/ప్రజా జ్యోతి**
టిజిఎస్ ఆర్టీసీ నర్సంపేట డిపో లాజిస్టిక్స్ ద్వార భక్తుల ఇంటి వద్దకే శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాలు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ తెలిపారు. భక్తులు తలంబ్రాల బుకింగ్ కొరకు నర్సంపేట బస్టాండు యందు గల కార్గో, లాజిస్టిక్స్ ఆఫీస్ యందు కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యుటివ్ నరేందర్, కార్గో ఏజెంట్స్ వద్ద 151/- రూపాయలు చెల్లించి బుకింగ్ రషీదు పొందగలరని తెలిపారు. సీతా రాముల కళ్యాణం అనంతరం ఇంటి వద్దకు కార్గో ఏజెంట్స్ ద్వారా తలంబ్రాలు పంపిణి చేస్తారని తెలిపారు. భద్రాచలం లోని శ్రీ సీతా రాముల కళ్యానానికి వెళ్లలేని భక్తులు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకుని శ్రీ రాముని ఆశీస్సులు పొందగలరని తెలిపారు. తలంబ్రాల బుకింగ్ కొరకు 9154298763,9704991357 నంబర్లను సంప్రదించగలరు.

# ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా ఎంపికైన అమీనాబాద్ మోడల్ స్కూల్

**నర్సంపేట/మార్చి17/ప్రజాజ్యోతి**
కేంద్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టితో విద్య ద్వారా వ్యక్తి నిర్మాణం తద్వారా జాతి నిర్మాణం జరిగి సౌశీల్యవంతమైన భారత్ కోసం జాతి జీవనంలో నీతి నిజాయితీ అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే నాణ్యమైన విద్య అందించడానికి భవిష్యత్ తరాలు నైపుణ్య వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది ఈ పథకంలో ఎంపికైన పాఠశాలకు ఐదు సంవత్సరాల కాలంలో ఒక కోటి రూపాయల మౌలిక వసతుల కోసం విద్యార్థుల మేధోసంపతి పెంపుకు కృషి పెంపొందించడం కోసం ఈ కోటి రూపాయలను ఐదు సంవత్సరాలలో ఖర్చు చేస్తుంది ప్రతి సంవత్సరానికి 20 లక్షలు, వీటిలో ప్రతి విద్యార్థిని విజ్ఞాన విహారయాత్రకు తీసుకెళ్తుంది ఏకరూప దుస్తులను పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందిస్తుంది. సైన్స్ మ్యాథ్స్ లాబరేటరీలను ఏర్పాటు చేస్తుంది విద్యార్థుల క్రమశిక్షణ కోసం ఎన్ సి సి ఏర్పాటు చేస్తుంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తుంది రుచికరమైన పౌష్టికమైన భోజనం అందిస్తుంది డిజిటల్ క్లాసుల రూమ్ లు లాబరేటరీలు ఏర్పాటు చేస్తుంది విద్యార్థు లు వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భావి భారతంలో ఉత్తమ పౌరులుగా పారిశ్రామిక వేత్తలుగా వాణిద్య వేత్తలుగా యువతను పేరేపించే విధంగా నిలవాలని నర్సంపేట భారతీయ జనతా పార్టీ పిలుపునిస్తుంది మీ ప్రాంతంలో పాఠశాలను ఎంపికకు కృషిచేసిన పాఠశాల ప్రిన్సిపాల్ కి ఉపాధ్యాయుల బృందానికి బిజెపి కృతజ్ఞతలు తెలియజేస్తుంది ఈ పథకానికి మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి నర్సంపేట భారతీ య జనతా పార్టీ ధన్యవాదాలు తెలియజేస్తుంది డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా అటల్ దిక్కరింగ్ ల్యాబ్ ల కోసం పది లక్షల రూపాయల నిధులను కూడా అనేక పాఠశాలకు మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం పీఎం ఎంపికైన పాఠశాలకు కూడా నిర్వహణ నిధులు ప్రతి ఏటా ఇచ్చినట్టుగానే ఈ విద్యా సంవత్సరం కూడా ఇవ్వాలని నర్సంపేట భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు దామరుప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దుంక దువ్వ రంజిత్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, బీజేవైఎం నాయకులు జూలూరి మనీష్ గౌడ్, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, సీనియర్ నాయకులు మురహరి విజయ్, కొంకటి నవీన్ రెడ్డి, భానోత్ రాజేందర్, కీసరి సాంబరాజు, లక్ష్మీనారాయణ, కాటి హరీష్, మామిడాల రమేష్, హరికృష్ణ,గణేష్, శ్రీనాథ్, నరేష్, సంతోష్, నరేష్,భవాని శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు జరిగింది.




# వసంత చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి బియ్యం అందజేత




**భీమదేవరపల్లి, మార్చి 17 ప్రజా జ్యోతి**
భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన పట్టాభి వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి స్థానిక కాంగ్రెస్ యువజన నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, వసంత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ 50 కిలోల బియ్యం అందజేశారు. మృతుల కుటుంబాలకు తన వంతు సహాయం చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నాడు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పోగుల శ్రీకాంత్, చిట్కురి అనిల్, నితిన్ పాల్గొన్నారు.

# రైతులు పండించిన మిర్చికి కనీస మద్దతు ధర లభించాలి

## - సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



**మరిపెడ,మార్చి17(ప్రజాజ్యోతి)**
మిర్చి రైతులు అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో మిర్చి రైతుకి కనీసం ధర దక్కక రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది దీనివల్ల రైతులు అప్పులు తెచ్చి పంటకు పెట్టుబడి పెట్టి ధర తక్కువగా ఉండటం వలన కనీసం వారు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికిందని పరిస్థితి ఏర్పడి రైతులు ఆత్మహత్యలకు దారితీస్తుంది స్తుంది కాబట్టి మిర్చి కనీస ధర 28 వేల రూపాయలు ప్రకటించి మిర్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అనిసిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. మరిపెడ లో అన్ని గ్రామాలలో రబీ సీజన్లో వరి పంట చేతికొచ్చే సమయంలో భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎన్ని ఎండిపోతున్నాయి వెంటనే అధికారులు అధికారులు,డోర్నకల్ ఎమ్మెల్యే ఎస్సారెస్పీ నీటి ద్వారామరిపెడ మండలానికి విడుదల చేసి అన్ని గ్రామాల్లోని చెరువులను నింపి పంటలను కాపాడాలని రైతులను ఆదుకోవాలని కోరుకుంటున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్,పట్టణ కార్యదర్శి నాయకులు అంజి,నారాయణ,బద్రు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



**దేవరుప్పుల మార్చ్ 17, (ప్రజాజ్యోతి):**
దేవరుప్పుల మండలం బోడబండ తండాలో అక్రమంగా కాస్తున్న నాటు సారా స్థావరాలపై పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. 20 కేజీల పటిక, 50 కేజీల బెల్లం, 200 లీటర్ ల పానకంతో పాటు 2 లీటర్ల గుడుంబా లాను సీజ్ చేసి, పానకంను ధ్వంసం చేశారు. ఈ ఘటనలో బానోతు శ్వేత అనే మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సృజన్ కుమార్ తెలిపారు. ఇంకా ఎవరైనా నిషేధిత అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**దామెర, మార్చి 17 (ప్రజాజ్యోతి):**
బీజేపీ నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామానికి చెందిన కనుకుంట్ల సాంబలక్ష్మి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించి అండగా ఉంటానని చెప్పి, ఆర్థిక సాయం అందజేశారు. మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, ఓబిసి మోర్చ మాజీ మండల అధ్యక్షులు సదయ్య, మాజీ బూత్ అధ్యక్షులు దురిశెట్టి మహేందర్, గండు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్తల హామీలను నెరవేర్చాలి



**భీమదేవరపల్లి మార్చి 17 ప్రజా జ్యోతి...**
.ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2023 లో ఆశా కార్యకర్తలు 15 రోజుల నిరవధిక సమ్మె అనంతరం అప్పటి హెల్త్ డైరెక్టర్ ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ, భీమదేవరపల్లి మండల ఆశా కార్యకర్తలు తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ, 2024 లో ఆరోగ్య శాఖ కమీషనర్ కార్యాలయం ముందు ఆశాల ధర్నా, చర్చల సందర్భంగా కమీషనర్ స్పందిస్తూ రూ. 50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ. 50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. సమస్యలు పరిష్కారం చేయాలని, అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు ఈ సంవత్సర కాలంలో మంత్రులకు, ఎంఎల్ఎలకు. ఉన్నతాధికారులకు ఆశాలు అనేక విజ్ఞప్తులు చేశారు. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగ దండోర నిరసన దీక్ష ప్రారంభం

**-ప్రారంభించిన విహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ భద్రునాయక్**



**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా గోవిందరావు పేట మండలకేంద్రంలో సోమవారం మాదిగ దండోరా ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎల్ హెచ్ పిఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు బానోత్ భద్రు నాయక్,దండోరా జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్య మాదిగ పాల్గొని మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీల వర్గీకరణ అమలు చేయక పోతే గ్రూప్ 1,గ్రూప్ 2,గ్రూప్ 3 నియామకంలో మాదిగ, మాదిగ ఉపకులాలకు తీవ్ర నష్టం జరుగు తుందని ఆరోపించారు .ఎస్సీల వర్గీకరణ కోసం మాదిగలు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ నాయకత్వంలో చేసిన పోరాటం ఉద్యోగాల కోసం అని,అలాంటి వర్గీకరణ అమలుచేయకుండా ఉద్యోగ నియామకాలు చేపడితే మాదిగలకు ఏం న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. ఆగమేఘాల మీద అసెంబ్లీలో బిల్లుపెట్టిన ఎస్సీ వర్గీకరణ జాబితాలో తక్కువ జనాభా కలిగి ఎక్కువ ఉద్యోగాలుపొందిన కులాలు ఏ - గ్రూపు కలిగి ఉండడం,సి - గ్రూపులో దేశంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి పొందిన మాల కులంలో ఉంచిన నేతకాని కులాన్ని ప్రత్యేకంగా గ్రూపును కేటాయించకుండా తప్పుల తడక ఉన్న ఎస్సీ వర్గీకరణ నివేదికను సరి చేయకుండానే గ్రూప్స్ నియామక ఫలితాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలను ఇంకా పదేళ్లపాటు ఉన్నత ఉద్యోగాలలోకి రాకుండా కాంగ్రెస్ పార్టీ కుట్రను ప్రజలు ప్రజా స్వామికవాదులు గమనిస్తున్నారని మాదిగ ఉపకులాల ప్రజలు చైతన్యంతో హక్కుల ఉద్యమాన్ని కొనసాగించాలని కోరారు. ఎన్ హెచ్ ఆర్సీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు దీక్షా శిబిరంనకు విచ్చేసి మద్దతు ప్రకటించారు. ఈ దీక్షలో ఉద్యమకారులు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎనగందుల మొగిళి మాదిగ,మండల కార్యదర్శి జంగిడి ప్రకాశ్ మాదిగ,గోవిందరావుపేట గ్రామ బూత్ అధ్యక్షుడు కేశపాక కార్తీక్ మాదిగ, మాదిగ డప్పు కళామండలి మండల నాయకులు జన్ను సాంబయ్య మాదిగ,కొత్తపల్లి నరేష్ మాదిగ,గోపీదాస్, చిన్న సారయ్య మాదిగ, తెలంగాణ ఉద్యమకారుల సీనియర్ నాయకుడు,ఎన్ హెచ్ఆర్సీ మండల అధ్యక్షుడు కొండి రమేష్ మహాజన్,ఎంఎస్పీ మండల అధ్యక్షుడు పసుల భద్రయ్య మాదిగ,ఎల్ హెచ్ పిఎస్ మండల నాయకుడు అజ్మీర రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం పురావిధుల్లో రామయ్య గోటి తలంబ్రాల ముత్యాలు ఊరేగింపు యాత్ర



**గణపురం ప్రజాజ్యోతిమర్చి17**

భద్రాచల శ్రీ సీతారాముల కళ్యాణం కొరకు గోటుతో వలసిన తలంబ్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని ధర్మ రావు పేటగ్రామం లో శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో తీసుకొని వచ్చి భద్రాచల పురవీధులలో ఊరేగింపుగా తీసుకొని స్వామి గుడి చుట్టూ ప్రదక్షిణ చేసి గోటి తలంబ్రాలను ముత్యాలు పట్టు వస్త్రాలు పళ్ళు మిఠాయిలు పూలు ఆలయ అధికారి ఏఈఓ కు అందజేయడం జరిగింది గోటి తలంబ్రాలతో పాటు శ్రీరామనవమికి మహా అన్నదాన ప్రసాదం కొరకు రెండు క్వింటాళ్ల బియ్యం విరాళంగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం దాదాపు 100 మంది సేవకులుగా చేరుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని శ్రీఉమామహేశ్వర సేవాసమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆకుల దామోదర్ దేనికి రాజేందర్ కనికల శివకృష్ణ కురిమిళ్ళ తిరుపతి తనికెళ్ళ వసంత పోలు రాజమ్మ తదితర సేవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దినకర్మలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు.



**మహాముత్తారం,మార్చి 17. ప్రజాజ్యోతి**

మండలంలోని స్తంభంపల్లి పీపి గ్రామానికి చెందిన మండల పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు రమ్య భర్త బౌతురాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం అతని దశదిన కర్మలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి సీనియర్ నాయకుడు లింగమల్ల దుర్గయ్య మంత్రి శ్రీధర్ బాబు వ్యక్తిగత సహాయకుడు ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిడి రాజేష్, గ్రామ శాఖ మహిళా అధ్యక్షురాలు బౌతు లక్ష్మి, యువజన కాంగ్రెస్ నాయకులు రామ్,పాల్గొన్నారు.

## గుండ శ్రీనివాస్ కు కార్మిక శ్రమ శక్తి అవార్డు ప్రదానం



**వరంగల్ సిటీ, మార్చి 17 (ప్రజాజ్యోతి):**

సర్ సివి రామన్ అకాడమీ(సేవా సాంస్కృతిక సంస్థ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందిస్తున్న పలువురికి హైదరాబాదులో అవార్డు ప్రదానం చేశారు. అందులో భాగంగా వరంగల్ నగరంలోని శంభుని పేట విద్యుత్ సబ్ స్టేషన్ లో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న గుండ శ్రీనివాస్ కు కార్మిక శ్రమ శక్తి అవార్డు ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పగడాల అశోక్ డీసీపీ, సీవి శాస్త్రి, కాట శంకర్ రావు, బ్రమ్మశ్రీ శ్రీ కృష్ణ చాముండేశ్వరి మహర్షి తదితరులు హాజరయ్యారు. గుండ శ్రీనివాస్ కార్మిక నాయకునిగా అనేక సేవలు అందిస్తూ నిరంతరం కార్మిక పక్షాన పోరాడుతుంటారు. ఈ సందర్భంగా గుండా శ్రీనివాస్ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి కార్మిక శ్రమ శక్తి అవార్డుతో గౌరవించిన సర్ సివి రామన్ అకాడమీ (సేవా సాంస్కృతిక సంస్థ) వారికి ధన్యవాదాలు తెలిపారు.

## వికలాంగులకు ఉచితంగా వీల్ చైర్ పంపిణీ



**వరంగల్ సిటీ, మార్చి 17 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని నిరుపేద ఫ్లోర్ వాకర్ వికలాంగులకు బొగ్గరపు రామకృష్ణ ఆధ్వర్యంలో దాతల సహాయంతో ఉచితంగా వీల్ చైర్ పంపిణీ చేశారు. సోమవారం నగరంలోని శ్రీ వెంకటేశ్వర బధిరుల పాఠశాలలో బోగ్గరపు రామకృష్ణ ఆధ్వర్యంలో చిన్ననాటి మిత్రబృంద దాతల సహాయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 11 మంది నిరుపేద ఫ్లోర్ వాకర్ వికలాంగులకు, 11 మంది వికలాంగులకు వీల్ చైర్ లను మరియు ఒక్కరికి చంక కర్రలను ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఇలా దాతల సహాయంతో నిరుపేద వికలాంగులకు ఉచితంగా వీల్ చైర్లు ఇప్పిస్తూ వారికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న రామకృష్ణ మరియు వారికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నాయకులు ఎండి అజీమ్, బండి చక్రపాణి, గై సతీష్, బత్తిని రాజు, పోరండ్ల సంపత్, బైల గోపి మరియు శ్రీ వెంకటేశ్వర బదిరుల పాఠశాల ఇన్చార్జి మరియు ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ప్రజా జ్యోతి వార్త కథనానికి ఎమ్మెల్యే స్పందన

**-బుక్కెడు నీళ్ళ కోసం అల్లాడిపోతున్న గ్రామస్తులు అన్న హెడ్లైన్ తో వచ్చిన వార్త...**

**-వార్తను చూసిన వెంటనే అధికారులకు ఫోన్**

**-తండాలో నీటికొరత లేకుండా చూడాలని ఆదేశం**

**కొడకండ్ల రూరల్ మార్చి 17 (ప్రజాజ్యోతి) :**

గ్రామంలో త్రాగు నీరు లేక గొంతు తడుపుకోడానికి ప్రజలు నానా కష్టాలు వ డు తు న్నా ర ు. % ఎ % వే న వి ప్రారంభం లోనే నీటి కొరత ఏర్పడడంతో తండా ప్రజలకి ఏం చెయ్యాలో అర్థం కాక ఎవరికి చెప్పుకోవాలో తెలీక అయోమయంలో ఉన్న గ్రామస్తుల బాధను అర్థం చేసుకున్న ప్రజా జ్యోతి దినపత్రిక ఆదివారం వార్తను ప్రచురించింది. బుక్కేడు నీళ్ళ కోసం అల్లాడిపోతున్న గ్రామస్తులు అన్న హెడ్లైన్ తో వచ్చిన వార్త కథనానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి స్పందించారు. ప్రజా జ్యోతి పత్రికలో వచ్చిన వార్తను చూసిన వెంటనే కోడకండ్ల మండల ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ మహేందర్ తో మాట్లాడి తండాలో మిషన్ భగీరథ నీటి కొరత గాని, త్రాగడానికి నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న గ్రామాలను, తండాలకు నీటి కొరత లేకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. మిషన్ భగీరథ నీరు సరిపడ అందుబాటులో ఉందని, ఇంతకు ముందు వేసిన బోర్లలో నీళ్లు అడుగంటి పోయాయని కొత్త బోర్లు కావాలని తండా వాసులు అంటున్నారని తెలిపారు. త్వరలోనే బోడోనికుంట తండా లో నీటి కొరత లేకుండా చూస్తామని సూచించారు.

## నిర్మాణానికి 50వేల విరాళం

**-ఎస్. ఆర్. ఆర్ .ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.**



**రాయపర్తి మార్చి 17 ప్రజా జ్యోతి.**

రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం మైలారంఎల్లమ్మ గుడి స్థలానికి 50,000 రూపాయలు విరాళం అందించిన ఎస్ .అర్.అర్ .ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.రాయపర్తి మండలం మైలారం గ్రామంలోస్థానిక ఎస్సి కాలనీ లో చిర్ర పంగ వాళ్లకు సంబదించిన ఎల్లమ్మ గుడి కి భూమి అవసరం నిమిత్తం, సోమవారం ఎస్ . ఆర్ .ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి అడుగగా తక్షణమే స్పందించి భూమి అవసరానికి గాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్. అర్. అర్. ఫౌండే షన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్ర మం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూని యన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, మరియు పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్, ఎల్లస్వామి,చిర్ర బిక్షపతి, చిర్ర ఎల్లయ్య, చిర్ర సోమన్న, చిర్ర యాకయ్య, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ ని మరమ్మత్తు చేయించాలి ప్రజావాణిలో సిపిఐ ఫిర్యాదు

**పోలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,మార్చి 17**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి చెల్పూర్ నుండి భూపాలపల్లి వరకు సెంట్రల్ లైటింగ్ గత కొన్ని రోజులుగా వెలగటం లేదని వెంటనే దానిని మరమ్మత్తు చేపట్టాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు. ప్రవీణ్ కుమార్ తహసిల్దార్ కార్యాలయం ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా భూపాలపల్లి పట్టణంలోని చికెన్ మటన్ షాపులను వెంటనే కూరగాయల మార్కెట్ లో ఏర్పాటు చేసిన షాపులకు తరలించాలని కోరారు. మెయిన్ రోడ్డుకు చికెన్ మటన్ షాపులు దుమ్ము ధూళితో విక్రాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం లక్షల రూపాయలతో కూరగాయల మార్కెట్ లో చికెన్ మటన్ సెంటర్లకు పక్కా షాపులు కట్టించినప్పటికీ ఇప్పటివ రకు ఏ ఒక్క షాపుకు కేటాయిం చకపోవడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. నిరుపయోగంగా ఉన్న షాపులను వెంటనే చికెన్ మటన్ సెంటర్ లకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వేముల శ్రీకాంత్, పసునూటి మహేష్, దొంతరబోయిన అజయ్, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధువు వరులను ఆశీర్వదించిన ఏఎంసి మార్కెట్ చైర్మన్

**వర్ధన్నపేట మార్చి 17 (ప్రజా జ్యోతి):**

వర్ధన్నపేట నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభకాంక్షలు తెలిపిన, ఏ ఎం సి చైర్మన్ నరుకుడు వెంకటయ్య వర్ధన్నపేట మండల కేంద్రము లోనీ ఉప్పరపెల్లి రోడ్డు శ్రీ లక్ష్మి గార్డెన్ పంక్షన్ హల్ నందు కట్రియాల గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాంపెల్లి రవీందర్ -రమ కుమారుడు నాంపెల్లి అవినాష్ , అన్విత వివాహ మహోత్సావ కార్యక్రమానికి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ వివాహ శు భాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్,మైనార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఉపసర్ప్ ఎండీ అక్బర్, కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య, కట్రియాల టెంపుల్ చైర్మన్ కట్ట వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్ ,ఎస్సీ సెల్ మండల అధికార ప్రతినిధి కందికా ఏళ్ళాస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మూనిగాల సృజన్, దొమ్మటి ఏళ్లగౌడ్ లు పాల్గొన్నారు...



# ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగపరచు కోవాలి



**చిట్యాల ( ప్రజా జ్యోతి ) మార్చ్ 17,**

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో జయశ్రీ మండల అధికారుల తో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ప్రజలు వారి సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి నలుగురు దరఖాస్తులు చేసుకున్నట్లు వారు తెలిపారు. ఆయా శాఖల అధికారులతో సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం దోహదపడుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

**- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి**

**- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మరిపెడలో రిలే నిరవధిక దీక్షలు ప్రారంభం**



**మరిపెడ,మార్చి17(ప్రజాజ్యోతి)**

తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరవధిక దీక్షలను ఆ సంఘం సీనియర్ నాయకులు మంద వెంకన్న పూలమాల వేసి ప్రారంభించారు. ఈ దీక్షలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఇరుగు రవి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్ట బద్ధత కల్పించేంతవరకు గ్రూప్ 1,2,3తో పాటు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు,ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు,అన్ని రకాల ఉద్యోగ భర్తీలను తక్షణమే నిలుపుదల చేయాలన్నారు. మాదిగ,మాదిగ ఉప కులాలకు న్యాయం జరిగేంత వం-కు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు రాష్ట్రంలో రెండు మంత్రి పదవులు ఏర్పాటు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఓయూలో జరుగుతున్న నిరసన దీక్షలను ధ్వంసం చేసి ఓయూ విద్యార్థులను, ఎమ్మార్పీఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాదిగల వర్గీకరణ సమస్యను పరిష్కరించని యెడల రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరిపెడ పట్టణ అధ్యక్షులు బాషిపంగు వీరబాబు, మరిపెడ మండల అధ్యక్షుడు ఐనాల వెంకన్న,సంఘం నాయకులు ఎడెల్లి వెంకన్న,రంగన్న, తప్పెట్ల వెంకన్న, భాషిపంగు నాగరాజు,తప్పెట్ల సైదులు, మంద వెంకన్న,సీత వెంకన్న,వంగూరి బాబు, బాషిపంగు వెంకన్న,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి అంగడి సంత వేలం


**రాయపర్తి, మార్చి 17, ప్రజా జ్యోతి.**

రాయపర్తి గ్రామపంచాయతీలో అంగడి సంత వేలం 2025 బి26 సంవత్సరానికి గాను మార్చి 19వ తేదీ ఉదయం 11 గంటలకు అంగడి బహిరంగ వేలం/టెండర్ ప్రకటన గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ ఆధ్వర్యంలోనిర్వహించడం జరుగుతుందని షీల్డ్ టెండర్లు స్వీకరించబడునని గ్రామపంచాయతీ కార్యదర్శి వల్లపు వినోద్ ఒక ప్రకటన విడుదల చేశారు. అంగడి సంత వేలంలో పాల్గొనేవారు ఉదయం 9 గంటల లోపల గ్రామపంచాయతీ కార్యాలయానికి రావలసిందిగా కోరారు.

# ఎస్సై డబ్బుల కోసం వేధిస్తున్నాడని కమిషనర్ కు ఫిర్యాదు

**- ఏ సి పి కి ఫిర్యాదు చేసిన స్పందించకుండా నాపైన ఎఫ్ఐఆర్ నమోదు**

**- బాధితుడు మెరుగు రమేష్**



**ఐనవోలు మార్చి 17 (ప్రజాజ్యోతి):**

ఐనవోలు ఎస్సై నన్ను డబ్బుల కోసం వేదిస్తున్నడని మేరుగు రమేష్ అనే వ్యక్తి సిపి కి ఫీర్యాధు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భాదితుడు ఫీర్యాధులో పేర్కోన్న వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పంతిని శివారు లో సర్వే నెంబర్. 323లో ఫంక్షన్ హాలు నిర్మాణం చేపడుతున్నాను. యిట్టి నిర్మాణాణం చేపడుతున్న క్రమంలో మాకు భూమి విక్రయించిన వారు నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దింతో నేను కోర్టు నుంచి ఇన్జెక్షన్ ఆర్డర్ తీసుకొని స్థానిక ఎస్ ఐ కి , ఏసిపి కి ఫిర్యాదు చేశాను. దినికి స్పందించకుండా నాపైనే అన్యాయంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తనను డబ్బులు కోసం వేదిస్తున్నట్లు తన దగ్గర ఆధారాలు ఉన్నాయని .యిట్టి లావాదేవిలు ఎస్సై గారి హెూంగార్డు కు తెలుసని ఫీర్యాధులో పేర్కోన్నారు.




# ఎస్సారెస్పీ కెనాల్ లో గుర్తు తెలియని శవం లభ్యం

**దామెర, మార్చి 17 (ప్రజాజ్యోతి )**



ఎస్సారెస్పీ కెనాల్ లో గుర్తు తెలియని శవం లభ్యమైంది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని దామెర శివారులోని ఎస్సారెస్పీ కాలువ లో సోమ వారం మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకొని వచ్చిం దని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ట్రైనీ ఐపీఎస్ మనన్ భట్, పరకాల రూరల్ సిఐ రంజిత్ రావు, దామెర ఎస్సై కొంక అశోక్ మృతదేహాన్ని పరిశీలించారు. ఎస్సారెస్పీ కాలువ ప్రవాహం ఎక్కువగా ఉండడం తో ఎస్సారెస్పీ డీ ఈ తో మాట్లాడి నీటి ప్రవాహాన్ని తగ్గించి స్థానికుడైన పండుగ శ్రీను సహకారం తో మృతదేహాన్ని కాలువ లోనుంచి బయటకు తీశారు. మృతదేహం లభించిందని వివిధ పోలీస్ స్టేషన్ లకు సమాచారం అందించగా ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మార్చ్ 8 వ తేదీన ఎస్సారెస్పీ కెనాల్ లో కొట్టుకు పోయిన వ్యక్తిగా అనుమానంతో వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే ఎల్కత్తుర్తి పోలీసులు, వ్యక్తి కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా తమ కుమారుడు ఎల్కతుర్తి కి చెందిన మహమ్మద్ సలీం (25) గా గుర్తించారు. మృతదేహం ను చూసి కుటుంబ సభ్యులు రోదించారు. కెనాల్ లో పడి చాలా రోజులు కావడంతో మృతదేహం డీ కంపోజ్ కావడంతో వైద్యులను ఘటనా స్థలానికి పిలిపించి అక్కడే పంచనామా, పోస్ట్ మార్టం ను నిర్వహించి మృతదేహాన్ని అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు.